ఏపీపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న మోడీ సర్కార్

మదనపల్లె మహార్యాలీతో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర మదనపల్లె : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమని అని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.గురువారం మదనపల్లె పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పీలేరు నియోజకవర్గ కన్వీనర్ ఎస్.రెడ్డి సాహెబ్ అధ్యక్షతన పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ నుండి మిషన్ కాంపౌండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు.అనంతరం మిషన్ కాంపౌండ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మయప్పన్,ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏపీ కాంగ్రెస్ మీడియా ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి,ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్,ఏపీసీసీ అధికార ప్రతినిధి పార్థసారధి రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రధానులు అందరూ ఆణిముత్యాలేనని కొనియాడారు.జవహర్ లాల్ నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు అందరూ దేశ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.ఇందిరాగాంధీ దేశ పురోభివృద్ధిలో తనదైన ముద్రవేశారన్నారు.ఇటీవల రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్రకు విశేష స్పందన లభించిందన్నారు.ఈ యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపాయన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వంతో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్,నిత్యవసరాలు ధరలు పెంచడంతోపాటు జీఎస్టీల రూపంలో సామాన్యులను దోచుకుంటున్నారని విమర్శించారు. దేశం మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విభజించి పాలించడమే బిజెపి విధానమని,వారు అనుసరిస్తున్న విధానాలతో అమాయకులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏపీపై కేంద్ర ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ అని,విభజన హామీలను పూర్తిగా విస్మరించిందన్నా రు. సంజీవని లాంటి ప్రత్యేక హోదాను పక్కనపెట్టేశారని, విశాఖ రైల్వే జోన్,పోలవరం ప్రాజెక్ట్,వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ వంటి అంశాలకు మంగళం పాడిందని దుయ్యబట్టారు. అదేవిధంగా రూ.23,500 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా,పిల్లికి బిక్షం వేసినట్లుగా కేవలం రూ.1050 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకు న్నదన్నారు. నరేంద్ర మోడీని ఎదిరించే దమ్ము ముఖ్యమంత్రి జగన్,టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు లేదని దుయ్యబట్టారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పాలన కోసం దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, ఇందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, తద్వారా రాహుల్ గాంధీని ప్రధానిగా చూస్తామన్నారు. చివరగా ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నూ బలంగా పుంజుకొంటుందని ఇది శుభ సూచక మన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మీడియా ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి ,రాష్ట్ర ఎస్.ఎస్. యు.ఐ వైస్ ప్రెసిడెంట్ అమృత్ తేజ,షేక్ అల్లా బక్ష్,గోశాల దేవి,మన్సూర్ అలీ, మహమ్మద్ షరీఫ్,డాక్టర్ వర్ధన్ చౌదరి, షేక్ అల్లా బక్ష్, ఎం.ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర యాదవ్, లీలా శ్రీనివాస్, సోమశేఖర రెడ్డి, పూల భాస్కర్, ఎస్.రెడ్డి సాహెబ్, వై.సురేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి,గుండాల రామచంద్ర,వేల్పుల శ్రీధర్, మీనా కుమారి, ఎస్. మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ,పవన్ కుమార్, ఎస్.కె. బాషా, ఎస్.గుల్షన్, అల్లాబక్ష్,మహమ్మద్ అలీ,ఖాసీం వలీ,ఎస్.ఖాదర్ బాషా,ముబారక్ ఖాన్, చలపతి, బి.నాగరాజు, గంగిరెడ్డి,పాలేటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ,బహిరంగ సభలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎస్.రెడ్డి సాహెబ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ఇ. కొత్తపల్లెలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఇ కొత్తపల్లె గ్రామ సచివాల యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంటకేశ్వర్లు తెలిపారు. సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించే ప్రాంతాన్ని గురువారం ఆయన వైద్యసిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష కార్యక్రమానికి సుమారు 512 మంది వ్యాధి గ్రస్తులను వైద్యసిబ్బంది గుర్తించారన్నారు. ఇ కొత్తపల్లి సచివాలయ పరిధిలో మరో నాలుగు గ్రామాలు వస్తాయన్నారు. ఈ గ్రామాల పరిధిలో సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టరు లిఖిత, సూపర్‌వైజర్లు సతీష్‌కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

భాగవత సప్తాహం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ శివారు ప్రాంతంలోని నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణాలయంలో గురువారం భాగవత సప్తాహం, శ్రవణ యజ్ఞం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా భాగవత సమాజం నిర్వాహకులు మాట్లాడుతూ కృష్ణాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భాగవత సప్తాహం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 11వ తేదీ వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

టిడిపి కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రామపురం : రాచపల్లీ పంచాయతీ వడ్డేపల్లి. ఎగువ ఉప్పర పల్లిలో అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటి వద్ద విశ్రాం తి తీసుకుంటున్న తిరుపతి వెంకట సుబ్బన్న. టేకురి రత్తయ్యలను గురువారం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు తాము అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన మోహన్ రామ్మోహన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్టీల్ ప్లాంట్ సాధన ర్యాలీనీ విజయవంతం చేయండి: కాంగ్రెస్

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ బోయే స్టీల్ ప్లాంట్ సాధన ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రేపు అనగా అక్టోబర్ 6వ తేదీన ఉదయం 10 గంటలకు కడపలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి పాత కలెక్టరేట్ వరకు ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్ జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మాజీ కేంద్రమంత్రి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు యం.యం పల్లంరాజు, పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ కార్యదర్శి సి.డి మయప్పన్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మీడియా సెల్ రాష్ట్ర చైర్మన్ తులసి రెడ్డి రాష్ట్ర నేతలు హాజరుకానున్నారన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఈ యొక్క ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్టీల్ ప్లాంట్ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. పాదయాత్ర ర్యాలీ ఉదయం 10 గంటలకు కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి బయలుదేరి ఎర్రముక్కపల్లి, కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ఏడు రోడ్ల సర్కిల్ మీదుగా పాత కలెక్టరేట్ (ఆర్డీఓ కార్యాలయం) వరకు భారీ పాదయాత్ర ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ ర్యాలీలో పాల్గొని స్టీల్ ప్లాంట్ సాధనకు మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు శ్రీరాములు, చంద్ర శేఖర్ రెడ్డి, ఛార్లెస్, చెప్పలి పుల్లయ్య, బాబు,సబ్బారెడ్డి ,లావణ్య, సురేష్ పాల్గొన్నారు.

మూడవ వార్డు అభివృద్దే నా లక్ష్యం: కౌన్సిలర్ సనిశెట్టి నవీన్

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీలో మూడవ వార్డు అభివృద్దే నా లక్ష్యమని కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్ అన్నారు. గురువారం మూడవ వార్డులో గత 35 సంవత్సరాలుగా లో వోల్టేజ్ విద్యుత్తుతో ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ అకెపాటీ అమర్నాథ్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.మేడా భవనం నందు ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రానున్న దసరా మహోత్సవాలకు అమ్మ వారి ఊరేగి%శీ%పుకు సమస్య లేకుండా నూతన ఎత్తు కరెంటు స్తంబాలు మరియు పాత కరెంటు వైర్లు తొలగించడం వాటి స్థానంలో నూతన కరెంటు వైర్లు మార్చాలని ఆదేశించారు. అధికారులు వెంటనే స్పందించి మూడో వార్డులో విద్యుత్ పనులను నిర్వహిస్తున్నారు. అడిగిన వెంటనే ప్రజా ప్రతినిధులు సహకరించినందుకు కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌టిపిపి సీఈకి 'భూపేష్' వినతి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయల సీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్‌టిపిపి)లో భూనిర్వాసితులు, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఆర్‌టిపిపి చీఫ్ ఇంజనీర్ నాగరాజుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. 1988లో సుమారు 450 మంది రైతులు ఈ పరిశ్రమ నిర్మాణం కోసం తమ భూములను అప్పగించిన విషయాన్ని భూపేష్ ఆ వినతి పత్రంలో గుర్తు చేశారు. ఇప్పటి వరకూ అందులోని కొంత మందికి ఉపాధి చూపకపోవడం దారుణమన్నారు. సుమారు 25 మందికి గత 8 సంవత్సరాలుగా ఉపాధి చూపుతామని ఆశ చూపుతూ కాలయాపన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అలాగే కలమల్ల గ్రామ పంచాయితీ పరిధిలో 10వ తరగతి నుండి బిటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య అధికంగా ఉందని స్థానికుల కింద వీరికి ఉపాధి చూపాల్సిన బాధ్యత ఆర్‌టిపిపి యాజమాన్యంపై ఉందని ఆయన ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన చట్టం మేరకు స్థానికులకు 75 శాతం స్థానికేతరులకు 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపాల్సి ఉందన్నారు. అయితే అందుకు భిన్నంగా నెల్లూరు జిల్లా నుండి ఇక్కడికి ఉద్యోగులను బదిలీపై రప్పించడం ఎంత వరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఆర్‌టిపిపిలోని కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. కాగా భూపేష్ వెంట ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ నాయకులతో పాటు కాంట్రాక్టు కార్మికులు, టిడిపి శ్రేణులు ఉన్నారు.

సురక్ష ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య సిబ్బంది తెలిపారు. పట్టణ పరిధిలోని 22వ వార్డులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సుమారు ఏడు రకాల వైద్యసేవలు అందిస్తారన్నారు. ఇంటి వద్దనే వైద్యపరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యమ్రంలో వాలంటరు మునికుమారి, ఏఎన్ఎమ్ శ్రీలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండల ఏపి యన్ విలేకరి సెప్టెంబర్ నెల16 తేదీన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని కొని బెటాలియన్ దగ్గర మృతి చెందాడు వైయస్సార్ బీమా కింద మృతి చెందిన వెంకట సుబ్బయ్య, కుటుం బానికి వైయస్సార్ బీమా కింద 4,90, 000 అందించామని సిద్దోటం గ్రామ పంచా యతీ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి తెలియజేశారు మృతి చెందిన రోజున తక్షణమే ఆర్థిక సహాయం కింద10,000 అందించామని ఆ కుటుంబానికి వైయస్సార్ బీమా కింద 5,00000 అందించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతి నిధి, ఓబులయ్య, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డేవిడ్ మైనారిటీ సోదరుడు మహబూబ్ బాషా(బాబి) పాల్గొన్నారు

జీ తెలుగులో తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8న సీరియల్ జాబిల్లి కోసం ఆకాశమల్లే అక్టోబర్ 9న ప్రారంభం!



విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగు భాష, సంస్కృతి సంప్రదా యాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు 'తెలుగు మీడియం ఐస్కూల్' అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్ షోతో మీ ముందుకు రాబోతోంది. అంతే కాదు, పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, మీ జీ తెలుగులో పారంభం కానున్నది. తెలుగు మీడియం ఐస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు భాషపై ఏమాత్రం అవగాహనలేని ఎనిమిది మంది విదేశీ పోటీదారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ఉంటుంది. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, అబ్బాయిలుగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రారంభమయ్యే లాంచ్ ఎపిసోడ్ బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ సెన్సేషనల్ ఎంట్రీతో అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. హార్యంక రాజవంశం యువరాణిగా పుట్టి గూడెం లో పెరిగిన ఓ అమ్మాయి కథతో రూపొందుతున్న సీరియల్ జాబిల్లి కోసం ఆకాశమల్లె. పుట్టుకతోనే తండ్రికి దూరమై తన గుర్తింపును కోల్పోయిన యువరాణి జాబిల్లిని నారాయణమ్మ చేరదీసి పెంచుతుంది. తనను పెంచిన కుటుంబానికి కృతజ్ఞతగా ఉంటూనే తన పుట్టుక గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. జాబిల్లికి తన గతం ఏంటో తెలుస్తుందా? తెలియాలంటే ఈ సోమవారం నుంచి ప్రసారమయ్యే జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ తప్పకుండా చూడాల్సిందని సన్నీలియోన్ తెలిపారు.

అంగన్‌వాడి అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో గురువారం అంగన్‌వాడి అసోసియేషన్ పులివెందుల ప్రాజెక్టు (ఏఐటియుసి అనుబంధం) కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలిగా విజయభారతి, ప్రధాన కార్యదర్శిగా విజయకుమారి, కోశాధికారిగా భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మిదేవి, సహాయ కార్యదర్శిగా పరిమళలు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయభారతి, విజయ కుమారిలు మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల తెలంగాణ రాష్ట్రంలో కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇవ్వాలన్నారు. లబ్దిదారులులకు ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దుచేయాలన్నారు. మినీ అంగన్‌వాడీలను మెయిన్‌గా గుర్తించాలన్నా రు.ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పదవీ విరమణ వయసు సమానంగా ఉండాల న్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 62సంవత్సరాల వయసు పెంచి పెన్షన్ సౌక ర్యం కల్పించా లన్నారు. అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభావతి, శాంతి, శివరాజీ, భారతి, శాంతి పాల్గొన్నారు.

ప్రజారోగ్యాలపై కమీషనర్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని పలుప్రాంతాలలో వర్షపునీరు నిలిచి ఉన్న నేపథ్యంలో దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం మునిసిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌కు వినతి పత్రం సమర్పించారు. దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా వలసపల్లె రస్తాలోని కటిక బజారులో రోజుల తరబడి నీరు నిలువ వుండి, పాచి కట్టి దుర్గంధం వ్యాపిస్తోందని వారు గుర్తు చేశారు. అలాగే శాంతినగర్, మహేశ్వర నగర్‌లో పైపులైన్ల లీకుల కారణంగా నీరు రోడ్డుపై నిలుస్తోందని వారు గుర్తు చేశారు. వెంటనే చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి యంవి సుబ్బారెడ్డి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ బాషతో పాటు రాధాకృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్ప వరం

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు గొప్ప వరం అని మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషన్ రెడ్డి,సర్పంచ్ కేశవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపనపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారిరువురు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పల్లెలో ఏర్పాటు చేస్తున్నారన్నారు.సాధారణ జబ్బులతో పాటు టీపీ, షుగర్,గుండె, కంటి సంబందిత రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వైద్య నిపుణులచే మందులు అందజేస్తున్నారన్నారు.అవసరమైతే ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేసి అక్కడ మెరుగైన వైద్య సేవలు అందజేస్తారన్నారు.దీర్ఘకాలంగా అనారోగ్యానికి గురైన వ్యక్తులతో పాటు,ఇంటికే పరిమితమైన వృద్దులకు డాక్టర్లు ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న తీరుపై ప్రజలు నుండి హర్షాతిరేకాలు వెల్లువెత్తు తున్నాయని తెలిపారు.ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు.ఈకార్యక్రమం లో సచివాలయ కన్వీనర్ ఎస్ ఖాదర్ మొహిద్దీన్,ఎంపిడిఓ శేఖర్ నాయక్, వైద్య సిబ్బంది, సచివాలయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే బయోమెట్రిక్ హాజరు 100శాతం వేయించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి లోని సి బాలికల బాలుర వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని విద్యార్థుల ఆరోగ్యం, చదువుల పట్ల శ్రద్ధ వహిస్తుందని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యకరంగా ఉండేటట్లు చూడాలన్నారు అంతే కాకుండా పదో తరగతి విద్యార్థులకు కోసం అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ట్యూటర్స్ ను నియమించి మంచి ఫలితాల కోసం కృషి చేయాలన్నారు వసతి గృహాల్లోని విద్యార్థుల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వసతిగృహ అధికారులకు సూచించారు కొత్త నిను ప్రకారం పిల్లలకు భోజనాలు వడ్డించాలని బయోమెట్రిక్ విధానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రతి వసతి గృహంలోని బయోమెట్రిక్ 80 శాతం. విద్యార్థులు బయోమెట్రిక్ హాజరు వేస్తున్నారని బయోమెట్ మీద తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ లు రమేష్ బాబు, శ్రీనివాసులు సావిత్రమ్మ, పాల్గొన్నారు.

బైకులను తగులబెట్టిన దుండగులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు సాయి నాధపురం సిఎస్ఐ చర్చి దగ్గర బుధవారం రాత్రి 11 గంటల సమయంలో దుండగులు బాటిల్ లో తెచ్చు కున్న పెట్రోల్ రెండు బైకులపై పోసి నిప్పు అంటించినట్లు స్థానికులు తెలిపారు. బైకు యజమానులు భూమిరెడ్డి అనిల్ కుమార్,జయ చంద్రుడు, ఇరువురు పోలీసులకు సమాచారం తెలపడంతో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ ఈరోజు బైకులపై పెట్రోల్ పోసి తగలబెట్టారు రేపు ఇక్కడ ఎండాకాలంలో బయట రాత్రి సమయాలలో నిద్రపోతున్నప్పుడు ఏదైనా జరుగుతే ఏమవుతుందని మీడియాకు తెలిపారు. కాబట్టి పోలీసులు దుండగులపై చర్యలు చేపట్టాలని అలాగే సాయినాధపురం, పాత సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో యువత చెడు అలవాట్లకు బానిసలై ఎక్కువగా తిరుగుతుంటారని మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతుంటారని ఈ ప్రాంతంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బ్యాక్ సైడ్ ఎక్కువ జరుగుతున్నాయని పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో జూనియర్ మహిళా కళాశాల, సాయిబాబా గుడి , సి ఎస్ ఐ చర్చి, ఎల్లమ్మ గుడి, ఆలయాలు విద్య కళాశాలలు ఉన్నాయి కాబట్టి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిఘా పెంచాలని నిరంతరం అసభ్యకరంగా పరివర్తించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - వీరబల్లి : క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎంపీపీ గాలి వీటి రాజేంద్రనాథ్ రెడ్డి ,ఎంపీడీఓ మల్లీశ్వరి పేర్కొన్నారు .గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడా విద్యార్థుల అభినందన సభలో వారు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే క్రీడారంగంలో రాణించాలన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి చదువుతోపాటు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు జిల్లా తరపున ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురా వాలని కోరారు. అనంతరం విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత అందించాలన్నారు విద్యార్థులకు క్రీడా రంగానికి సంబంధించి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన 9 మంది క్రీడాకారులను మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు మాధవరాజు, పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ముక్కొండ గ్రామం వద్ద 4 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కె.వి సబ్ స్టేషన్ ను సంయుక్తంగా ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్ చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి. మైదుకూరు మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు ,ఎంపీటీసీలు,ఎంపీపీ లు, స్థానిక వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యక్రమాలు,విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నాడు-నేడు దేశానికే ఆదర్శం: ఆకేపాటి

ఘనంగా ఆకేపాటి ఫౌండేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం"

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్,చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్ది రెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,ఎమ్మెల్సి రామ చంద్రా రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు లుపాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని, మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేని దన్నారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని సమాజంలో చిన్న పిల్లలను క్రమ శిక్షణతో పెంచి దేశానికి బావి పౌరులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ సమాజంలో మంచి విద్యా విధానాన్ని అందించి బావి తరాల పౌరులుగా తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.భారతదేశ చరిత్రలో గురువుకు ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు లో బాగంగా తరగతి గదులు, స్కూలు ఆవరణం, మౌలిక వసతువుల కల్పనతో ప్రభుత్వ పాఠశాలలు ఆహ్లాదకరంగా మారాయన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యార్థి దశ నుండే వారికి నూతన టెక్నాలజీని అందించి విద్యార్థుల భవిష్యత్తుకు నూతన బాటలు వేశారన్నారు. పిల్లల భవిష్యత్ మీ చేతుల్లో వుందని మన రాష్ట్రం మన దేశం బాగుపాడలంటే మీ కృషి ఎంతో ఉందని అన్నారు .అవినీతి లేని వ్యవస్థ ఏదైనా వుందంటే ఉపాధ్యాయ వృత్తే అన్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే పిల్లలకు జ్ఞానంతో పాటు ముఖ్యంగా క్రమశిక్షణ నేర్పించాలన్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో పెరిగితే మంచి మెరుగైన సమాజాన్ని నిర్మించగలమని అందుకు మీరు సహకరిం చాలని కోరారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశ్ మాట్లాడుతూ ఎంత అత్యున్నత స్థాయిలో ఉన్న వారందరికీ ప్రథమ గురువు ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థి దశలో చదువుకుంటున్నప్పుడు ప్రతి ఒక్కరికి తమ హీరో టీచర్లే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు చదువుతోపాటు సాంకేతికతను పరిచయం చేయడంతో పోటీ తత్వం పెరిగి భవిష్యత్తులో మంచి స్థానాన్ని చేరు కోవచ్చునని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా స్థాపించిన ఆకేపాటి ఫౌండేషనల్ ట్రస్ట్ ద్వారా రాజంపేట, కడప పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు 400 మందికి పైగా ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి,సత్కరించి అవార్డులు అందించారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కడప జిల్లా డీఈఓ రాఘవ రెడ్డి, అన్నమయ్య డీఈఓ పురుషోత్తం ,మాజీ ఏమ్మెల్సి పోచం రెడ్డి సుబ్బారెడ్డి, ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



గానుగపెంట హనుమంతరావును సన్మానించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జాతీయ పండిత రత్న అవార్డు గ్రహీత, విశ్రాంత అధ్యాపకులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష చేతుల మీదుగా మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయ రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ దాదాపు 57 సంవత్సరాల నుండి విశిష్ట సేవలందించి, జిల్లా నుం డి జాతీయ స్థాయి వరకు రాష్ట్రపతి అవార్డు, జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న డాక్టర్ గానుగపెంట హనుమంతరావు సేవలు జిల్లా కే గర్వకారణమన్నారు. విద్యా రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా సేవలందిస్తూ, సాహితీవేత్తగా, కవులుగా, కళాకారులుగా, మొల్ల సాహిత్య పీఠం అధ్యక్షులుగా డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అందిస్తున్న సేవలను ప్రత్యేకముగా అభినందిస్తూ, ప్రశంసించారు. అలాగే డిప్యూటీ సీఎం, ఉపాధ్యాయులందరికి

అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు నారపు రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఏ.పి. ఎస్.ఆర్.టి.ఎస్ డైరెక్టర్ బి హెచ్ ఇలియాస్, వైసిపి ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ ఎన్.ఆర్.ఐ తోట కృష్ణ, వైసిపి యువజన విభాగం జిల్లా కార్యదర్శి పస్తం అంజి, జయచంద్ర రెడ్డి, చెన్నంశెట్టి మురళీకృష్ణ, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోగల ఓ సత్రం వెనుకభాగంలో జూదమాడుతున్న 6మందిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి జంగంరెడ్డిపల్లికి వెళ్లామన్నారు. అక్కడ సత్రం వెనుక భాగంలో లోపల బయట అంటూ అరుపులు వినిపించడంతో అక్కడికి పరిశీలించగా జూదమాడుతూ పట్టుబడ్డారన్నారు. వారి వద్ద నుంచి రూ.1530ల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. జూదమాడుతున్నట్లు తెలిస్తే 9121100613 సెల్ నంబరుకు సమాచారం అందించాలని, అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థిని లింగాయపల్లి గ్రామానికి చెందిన బి. హేమలతకు తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి వారి స్నేహితులు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందించారు. బి. హేమలత బీటెక్ చదువు కోసం పాఠశాల ఉపాధ్యాయుల విజ్ఞప్తితో తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ వారు ఆర్థికంగా సహాయం చేశారు. వల్లూరు మండలం కుమదబెన్ జోషి నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వి సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్థికంగా, హార్దికంగా, భౌతికంగా సహాయం చేయడంలో తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ సభ్యులను అభినందించారు. పేద విద్యార్థిని హేమలతకు భవిష్యత్తులో ఉన్నత చదువు కోసం ఆర్థిక సహాయం చేస్తామని తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జీ.వి సాయి ప్రసాద్, తేజస్విని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత :ఎంపిడిఓ రంతులయ్య

విశాలాంధ్ర - యర్రగుంట్ల : బాల్య వివాహాల నిర్మూలన అధికారులతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపిడిఓ రంతులయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సమాఖ్యాల ప్రతినిధులు, విఓఏలకు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ బాల్య వివాహాల ద్వారా కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులకు పౌష్టికాహారం అందుతున్న తీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం జగదీశ్వరి, సీసీలు, గ్రామ సమాఖ్య ప్రతినిథులు, విఓఏలు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పూజనబోయిన నాగేశ్వరరావు ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంటు రమణారెడ్డి తెలిపారు. ఆ మేరకు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఆకేటి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కడప జెడ్పీ సభాభవనంలో నిర్వహించిన సమావేశంలో నాగేశ్వరరావుకు అవార్డును అందజేశారు. తమ పాఠశాల పీఈటీ నాగేశ్వరరావుకు అవార్డు రావడం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని రమణారెడ్డి వెల్లడించారు. ఆ మేరకు ఉపాధ్యాయ బృందం కూడా హర్షం వ్యక్తంచేసింది.

23 వ రోజు రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - మైదుకూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు 23వ రోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న మైదుకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులకు మద్దత్తుగా దీక్షలో పాల్గొన్న ప్రముఖ న్యాయవాదులు ఏఐటియుసి నేత శివరాం మరియు సిపిఐ నేత శ్రీ రాములు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా గీతాంజలి హై స్కూల్ టీచర్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేడు కడప జిల్లా పరిషత్ సభా భవనం నందు ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన సభలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా స్థానిక గీతాంజలి హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ గా అవార్డును అందుకున్నారు .గత 18 సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తూ కొన్ని వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దారు . పైనీ రంగ ఎంపిక పట్ల తోటి ఉపాధ్యాయులు, మిత్రులు ,బంధువులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు .ఇలాంటి స్థాయి కలిగిన ఎంతోమంది ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేస్తూ ,మంచి బోధనను అందిస్తున్నారని ,అందులో ఒకరికి "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు" రావడం ప్రశంసనీయమని కరస్పాండెంట్ శివరామి రెడ్డి కొనియాడారు .ఈ అవార్డును అందించిన ఆకే పాటి ఫౌండేషన్ ట్రస్ట్ వారికి , బహుమతి ప్రధానం చేసిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గారికి డి. ఇ. ఓ. శ్రీ రాఘవ రెడ్డి గారికి మనః పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని కరస్పాండెంట్ శివరామి రెడ్డి అన్నారు.

రేవతిదేవికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర- సిద్ధవటం: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కు సిద్దవటం శ్రీ సాయి హై స్కూల్ ప్రిన్సిపాల్ కె. రేవతి దేవికి ఎంపికయ్యారు. ఈ అవా ర్డును కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎం.వి. రామచంద్రా రెడ్డి, కడప మేయర్ కె. సురేష్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. రేవతి దేవికి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శ్రీ నలంద హైస్కూల్ గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కె. లలిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డకు ఎంపికయ్యారు. లలితకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉక్కు ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కడప నగరంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన సందర్భంగా కడపకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే అప్పటి యుపిఎ ప్రభుత్వం చట్టంలో రూపొందించారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన అంశాలలో ఒకటైన కడప ఉక్కుపరిశ్రమ ఏర్పాటును విస్మరించిందన్నారు. తొమ్మిదేళ్లుగా ఉక్కు పరిశ్రమపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఇంత వరకు బిజెపి ప్రభుత్వం నాన్చుతూ వచ్చిందన్నారు. ఇక ఏ మాత్రం సహించేదిలేదన్నారు. కేంద్ర పెద్దలకు కనివిప్పు కలగానే ఉద్దేశంతో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నారని, ర్యాలీకి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తండోపతం దాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపాల్‌రెడ్డి, బాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష .. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర - చెన్నూరు : గ్రామాలలో నిర్వహించే జగనన్న సురక్ష ఆ గ్రామానికి కావాలి శ్రీరామరక్ష అన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నా రు. గురువారం మండలంలోని శివాలపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్ నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించారన్నారు. ఇందులో భాగంగానే ఆయా సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ రెడ్డి(చిన్న), శివాల పల్లె సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, యువ నాయకులు చిన్న కొండారెడ్డి, ఆదిమూలం పుల్లయ్య, టి ఎన్ చంద్ర రెడ్డి, బీసీ యువ నాయకులు నిత్య పూజయ, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, తాసిల్దార్ పఠాన్ అలీ ఖాన్, ఈవోపీఆర్డీ సురేష్ బాబు, ఏపీఎం గంగాధర్, ప్రజలు పాల్గొన్నారు.

జేఏసీ మండల కన్వీనర్‌గా ఓబయ్య యాదవ్

విశాలాంధ్ర - ప్రొద్దుటూరు : జేఏసీ ప్రొద్దుటూరు మండల కన్వీనర్‌గా యం.ఓబయ్య యాదవ్ (ఎంపిటిసి) నియమించారు. ఈ మేరకు గురువారం దొరసానిపల్లెలోని తేగిరెడ్డి కళ్యాణమండపంలో వైసీపీ నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం యం.ఓబయ్య యాదవ్‌ను జేఏసీ మండల కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మేజర్ పంచాయితీలైన గోపవరం, సోములవారిపల్లె, కొత్తపల్లె పంచాయితీలోని వాలెంటీర్లు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఓబయ్య యాదవ్ మాట్లాడుతూ నన్ను జేఏసీ మండల కన్వీనర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డికి, మునిసిపల్ వైస్ చైర్మెన్ బంగారెడ్డికి, వైసీపీ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తనకిచ్చిన ఈ పదవితో పార్టీ అభివృద్ధికే కాకుండా మేజర్ పంచాయితీలైన కొత్తపల్లె, గోపవరం, సోములవారిపల్లె పంచాయితీలోని వాలెంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లను కనుక్కొని పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

నేత్రదానం చేసిన శ్రీరామిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బాకరాపురం ప్రాంతానికి చెందిన బండి శ్రీరామిరెడ్డి గురువారం నేత్రదానం చేశారు. శ్రీరామిరెడ్డి బుధవారం రాత్రి మరణించారు. దీంతో ఆయన భార్య సులోచన, కుమారుడు రవిశంకర్‌రెడ్డి, కోడలు సుజాత, కుమార్తెలు పద్మావతమ్మ, సునీత, అల్లుళ్లు శివప్రసాద్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవా సమితి రాజుకు కబురు పంపారు. దీంతో రాజుతో పాటు నేత్రనిధి టెక్నీషియన్ హరీష్‌లో మృతదేహం వద్దకు వెళ్లి కార్నియాలను సేకరించి వాటిని హైదరాబాద్ అగర్వాల్ ఆసుపత్రికి పంపించినట్లు రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు లేదా ఎవరైనా మరణించినట్లైతే 9966509364 అలాగే 7093204537 సెల్ నంబర్లకు సమాచారం అందిస్తే తాము పార్థివదేహం నుంచి కార్నియాలను సేకరిస్తామన్నారు.మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం వల్ల ఇరువురికి చూపును ప్రసాదించినవారవుతారన్నారు. దీని వల్ల అంధ రహిత సమాజంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అపోహలు వీడి అవగాహన కలిగి ప్రతి కుటుంబం సంప్రదాయంగా అలవరచుకోవాలని కోరారు. నేత్రదానం కోసం సహకరించిన శ్రీరామిరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులను సేవా సమితి పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, సభ్యులు అభినందించారు.

అర్హతలే ప్రామాణికం
డ్రైవర్లకు లైసెన్సు తప్పనిసరి: సీఐ ఈశ్వరయ్య

విశాలాంధ్ర - యర్రగుంట్ల : యర్రగుంట్ల ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ వాహనాల విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక అనుసరించాలని, లైసెన్సు కలిగిన డ్రైవర్లను మాత్రమే విధుల్లో చేర్చుకోవాలని యర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య ఉద్ఘాటించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు, సిబ్బందికి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తాజాగా ఎలంకూరుపల్లె, తుమ్మలపల్లె గ్రామాల మధ్య ఓ ప్రైవేటు పాఠశాల వ్యాన్ బోల్తా పడిన ఘటన పునరావృతం కాకూడదని దిశా నిర్దేశం చేశారు. డ్రైవర్లు వాహనాలు నడిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సదరు వాహనాల కండీషన్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, పరిమిత వేగంతోనే వాహనాన్ని నడపాలని, ముఖ్యంగా మద్యం సేవించడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. అలాంటివారిపై తాము చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు తమ సొంత పిల్లలు వాహనంలో వున్నట్లు భావించాలని గుర్తు చేశరు. యాజమాన్యాలు కూడా విద్యార్థుల విషయంలో అంతే జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఇన్సూరెన్స్, వాహనం కండీషన్ తెలుసుకుంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. యాజమాన్యాలు డ్రైవింగ్ లైసెన్సు లేనివారిని డ్రైవర్లుగా నియమించుకోరాదని గుర్తు చేశారు.

దాక్టరు ఓబులరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకుడిగా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరుగా పనిచేస్తున్న డాక్టర్ ఓబులరెడ్డికి శుక్రవారం ఘన సన్మానం జరిగింది. ప్రిన్సిపల్ చెరసాల యోగాంజ నేయులు మాట్లాడుతూ భౌతికశాస్త్ర అధ్యాపకుడిగానే కాకుండా సామాజిక బాధ్యతగా పరిశుభ్రత-పచ్చదనంపై అవగాహన కల్పించడంలో ఓబులరెడ్డి విశేష కృషి చేశారన్నా రు. ఆ మేరకు ఓబులరెడ్డిని విశ్వవిద్యాలయం చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేశారని ఆయన తెలిపారు. దీంతో ఓబులరెడ్డిని ఘనంగా సత్కరించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'సురక్ష'తో నాణ్యమైన వైద్యం :ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - యర్రగుంట్ల : ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్ర స్థాయిలోనే గుర్తించి వారికి మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సురక్ష వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని ఎంపిడిఓ రంతులయ్య, మండల తహశీల్దార్ నాగేశ్వర రావు పర్యవేక్షించగా జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్యతో పాటు పలువురు స్థానిక ప్రజా ప్రతినిథులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శిబిరంలో ప్రత్యేక వైద్యులు రజియా సుల్తాన్, నజీరుద్దీన్‌తో పాటు యర్రగుంట్ల, చిలమకూరు పిహెచ్‌సి డాక్టర్లు నాగార్జున, జోత్స్న, సాయి చరితతో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, సిహెచ్‌ఓ రమాదేవి, సూపర్‌వైజర్ సుభద్ర, సిబ్బంది పాల్గొని వైద్యసేవలందించారు.

ధర్మమే గెలుస్తుంది: బిటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు విషయంలో ధర్మమే గెలుస్తుందని టీడీపీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి విశ్వసించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ గురువారం నియోజకవర్గ పరిధిలోని దాదాపు అన్ని మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్కిల్‌స్కామ్‌లో చంద్రబాబు ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేద నే విషయం రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ విదేశాలకు అర్థమైందన్నారు. చంద్రబాబును మానసిక క్షోభకు గురి చేసిన జగన్ పాపాలు ఊరికేపోవన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ అంతకంతకు క్షోభ అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలందరూ టీడీపీకి పట్టం కట్టాలని చూస్తున్నారన్నారు. టీడీపీ గెలుపు ఖాయమైందని బిటెక్ రవి ధీమా వ్యక్తంచేశారు.

కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడిపై చర్యలు తీసుకోండి: సీపీఐ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులు సాగిస్తున్న దోపిడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటేసులుకు సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు విన్నవిం చారు. ఆ మేరకు ఆయన వినతి పత్రం సమర్పించారు. అనంతరం వెంకటరాములు మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుధ్యం పడకేసిందన్నారు. దీంతో ఎటు చూసినా విష జ్వరాలు విజృంబిస్తున్నాయన్నారు. ఒకవైపు దోమలమోతతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ప్రజలు రోగాల బారిన పడుతుంటే అధికారులు మాత్రం అంటీఅంటనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించా రు. గ్రామాలు సైతం అధ్వానంగా మారాయన్నారు. జ్వరాలను ఆసరగా తీసుకున్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఫీజులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అధికారులు స్పందించి అటు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలో పారిశుధ్య చర్యలు చేపట్టి మెరుగైన వైద్య సేవలు అందించాలని వినతిపత్రంలో కోరినట్లు వెంకటరాములు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలోసీపీఐ తొండూరు మండల కార్యదర్శి మిద్దె మురళీ, సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమం చెంతకు అనాథ

విశాలాంధ్ర- పులివెందుల: ఓ అనాథను ఆశ్రమం చెంతకు తరలించిన ఉదంతం పులివెందుల పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చిన్నన్న రూముల ప్రాంతానికి వెళ్లిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు అనాథను గుర్తించి అతని పేరు గోవర్ధన్‌గా నిర్ధారించారు. అయితే అయిన వాళ్లు అందరూ ఉన్నా పక్షపాతం రావడంతో గోవర్ధన్‌ను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో అనాథగా ఉండాల్సి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు కలిరి గోవర్ధన్ పరిస్థితి అర్థంచేసుకున్నారు. అనంతరం కిశోర్ సహకారంతో వేంపల్లె రాజీవ్‌నగర్‌లోని మదర్‌థెరిసాకు గోవర్ధన్‌ను ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్యకి అప్పగించారు.

బిజెపి జిల్లా నూతన కమిటీ నియాకం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కడప జిల్లా బిజెపి నూతన కమిటీని గురువారం జిల్లా అధ్యక్షులు వంగలి శశి భూషణ్ రెడ్డి నూతన కమిటీని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గజ్జల రామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, గోసుల కళ్యాణ్ రాజు, పెదబల్లి సుష్మ, చేకూరి శారదమ్మ, వనం నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉట్టి శ్రీనివాసులు, గాలి హరి ప్రసాద్, కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి లను అలాగే జిల్లా కార్యదర్శులుగా గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, శాలివాహన భార్గవ్ యాదవ్, ప్రశాంతి సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా మునగ సతీష్, యువమోర్చా అధ్యక్షులుగా బొమ్మన విజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా తేరా మహేష్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా శోబాబయ్, అధ్యక్షులుగా కోడి మూర్తి శ్రీరా ములు, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా వంగలి షఫీ ఉల్లా, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ప్రభు కుమార్ లను అలాగే జిల్లా అధికార ప్రతి నిధులు వాసా చలపతి, పాలెం సురేష్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్య దర్శులు జివిఎస్టి లక్ష్మణరావు, స్టేట్ కౌన్సిల్ నెంబర్ కే శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ జి శివకుమార్ లను ఆయన నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

పడకేసిన పారిశుద్ధ్యం.. పట్టించుకోని అధికారులు : సిపిఐ

విశాలాంధ్ర - పోరుమామిళ్ళ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఒక ప్రక్కదోమలు.. మరొకప్రక్కవిషజ్వరాలతో జనాలు అల్లాడిపోతుంటే అధికారులకు పట్టడం లేదని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్ లో అధికారులపైమండి పడ్డారు. సీపీఐజిల్లాకార్యదర్శి గాలి చంద్ర పిలుపు మేరకు గురువారం పోరుమామిళ్ళ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఐ పోరుమా మిళ్ళ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ మండలంలోని 17 గ్రామపంచాయితీలలో ఎక్కడ పారిశుధ్య నివారణ చర్యలుచేపట్టలేదన్నారు. దీని కారణంగా అంటువ్యాధులు ప్రభలి ప్రజలు మంచాల్లో మగ్గిపోతున్నారన్నారు. ప్రయివేటు ఆసుపత్రిలు కిటకిటలాడుతున్నాయన్నారు. కానీ ప్రభుత్వ అధికారులుమాకు రాలేదుగా అన్నట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు జ్వరము, జలుబు, కీళ్ల నొప్పులు, టైఫాయిడ్, మలేరియా వంటి రక రకాల వ్యాధులతో ఇబ్బందిపడుతూ ప్రయివేటు ఆసుపత్రుల్లో చేరి మగ్గి పోతున్నారన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ గాని, ఫాగింగ్, లార్వాల నియంత్రణ గాని, పారిశుధ్య నివారణ చర్యలు గాని తీసుకోవడంలో పంచాయతీ పాలకులు, అధికారులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు, పంచాయతీ సిబ్బంది అంటువ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల పరిషత్ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ రమణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, మండల నాయకులు ననమల చెన్నయ్య, శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, పిడుగు పేరయ్య, షాహిదా, గురమ్మ, విశ్వాసమ్మ, శ్రీనివాసులు, రంగచారి , నరసింహులు, కళావతి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

పరిశుభ్రత, పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పరిశుభ్రతకు,పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత సేవా ర్యాలీకి ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యం చేస్తే ఆనారోగ్యం బారిన పడతామన్నారు.ప్రతి ఒక్కరు స్వచ్ఛత సేవా కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, జిల్లా కోఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, డిఎల్ పిఓ పార్వతి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష, తహశీల్దార్ బి.రామమోహన్, ఎంపిడిఓ జాషువా,జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు, విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ లో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి లు పేర్కొన్నారు. స్వచ్ఛతా ఎక్ సంకల్ప కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశా ల నుండి మూడు రోడ్ల కూడలిలో నిర్వహించిన మానవహారంతో పాటు ఎంపీడీవో కార్యాలయం వరకు విద్యార్థులు, సచివాలయ సిబ్బంది తో కలిసి నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. వీధులలోని చెత్తను తోసి,చెత్తను ఎత్తి తేవేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతలో లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ టౌన్ ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఎంఈఓ చక్రే నాయక్ , ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, ఈఓపిఆర్డి పట్నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సి పి నాయకులు, చాన్ బాషా, సుబ్బరాజు , వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది ,జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

సమన్వయంతోనే శాంతి భద్రతలు సాధ్యం : ఎస్పీ

విశాలాంధ్ర రైల్వేకోడూరు: ప్రజలు, పోలీసులు సమన్వయం తోనే శాంతి భద్రతలు సాధ్యం అని అన్నమయ్య జిల్లా ఎస్పి క్రిష్టారావు పేర్కొన్నారు.గురువారం ఎస్పి రైల్వేకోడూరు సిఐ, ఎస్ఐ కార్యాలయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.తప్పుచేసిన వారు పోలీసుల నుండి తప్పించుకోలేరన్నారు.పాత ముద్దాయిల కదలికలపై నిత్యం నిఘా ఉంటుందన్నారు.ఎర్ర చందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు.గంజాయి నిర్మూలనకు పటిష్ఠమైన చర్యలు చేపట్టామన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

మిట్స్ కళాశాల విద్యార్థులకు జిందాల్ స్కాలర్షిప్

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు బి.టెక్, ఏం.బి.ఏ మరియు ఏం.సి.ఏ చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఎస్. ఆర్ జిందాల్ స్కాలర్షిప్ లు అందాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. మెరిట్ బేసిస్ తో విద్యార్థులకు 9000 నుంచి 16200 స్కాలర్షిప్ లు అందజేసినట్లు ఆయన అన్నారు. స్కాలర్షిప్ లు పొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా తదితరులు అభినందనలు తేలియాజేశారు.

విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టిన పాములపాటి

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పూర్వపు దివంగత విద్యార్థి పాముల పాటి వెంకటసుబ్బానాయుడు జ్ఞాపకార్థంగా గురువారం ఆయన సోదరుడు పాములపాటి సుబ్బరాయుడు నాయుడు కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీలోని గవర్నమెంట్ హైస్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ వస్తున్నారు. అదేవిధంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందజేస్తూ వస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రారెడ్డి, హెడ్మాస్టర్ ఎ.కవితభారతి, ఇంఛార్జి హెడ్మాస్టర్ ఆర్.చంగల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉమాశంకర్,ఖాజామొహిద్దీన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు రాజ్ కుమార్ ఎంపిక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్లో సివిక్స్ (పిజిటి)గా పనిచేస్తున్న సుందర్ రాజ్ కుమార్ ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి చేతులమీదుగా ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. రాజ్ కుమార్ మంచి ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ఈయన సేవలను గుర్తించి ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈయన ఎంపిక పట్ల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, అధ్యాపకులు విజయకుమారి, నాగయ్య నిత్యపూజయ్య సుధాకర్ జమ్రుత్ బేగం శ్రీకళ సుజాతమ్మ ఉపాధ్యాయులు మురళి నాయక్ ప్రసాద్ భారతి ఆఫీస భాను సుమీయ రాజేశ్వరి సుధీర్ కుమార్ రసూల్ పిడి సోమశేఖర్ నాయక్ అరుణకుమారి ఉమామహేశ్వరి మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అవార్డు అందుకున్న హెచ్ఎం శ్రీదేవి

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం జడ్పీ బాలికల కళాశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి ఉత్తమ ఉపాధ్యా యినిగా గురువా రం అవార్డు అందుకున్నారు.కడప జడ్పీ చైర్మన్ అమరనాథ రెడ్డిచే ఆమె అవార్డు అందుకోవడం జరిగింది. ఎంపికైన ఆమెను మండలంలోని విద్యాధికారులు ఉపాధ్యాయు లు అభినందించారు.

పాము కాటుతో మహిళా రైతు మృతి

విశాలాంధ్ర-పీలేరు: పాము కాటుకు గురై మహిళా రైతు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ ఎనుములవారిపల్లెకు చెందిన చిన్నరాజు భార్య ఈశ్వరమ్మ (52) గురువారం సాయంత్రం గ్రామం పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి పశు గ్రాసం కొస్తుండగా పాము కాటుకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ఆమె మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- క్యాంపు శిబిరాల వద్ద మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటి: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జగనన్న సురక్ష ఆరోగ్య క్యాంపు శిబిరాల వద్ద ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి "జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణ"పై వైద్యాధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అధికారులు కూడా క్యాంపుల నిర్వహణ బాగా చేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఈ శిబిరాలలో స్పెషలిస్ట్ డాక్టర్లు మెడికల్ అధికారులు బాగా భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ఇందుకు అందర్నీ అభినందిస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ మెడికల్ అధికారుల లాగిన్ లో సురక్ష క్యాంపు మొదలుపెట్టినట్లు ఉదయం 10 గంటల లోగా తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు క్యాంపు ముగిసిన పిదప కూడా ఆన్లైన్లో నమోదు చేయా లన్నారు. ఈ అంశాన్ని మండల స్పెషల్ అధికారులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష యాప్ లో చిన్నపిల్లలు స్కూల్ విద్యార్థులు గర్భవతుల ఓపి ఎంట్రీలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ నమోదును సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, తాసిల్దార్లు, మెడికల్ అధికారులు ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటుకు రెండు రోజులు ముందు ప్రీ క్యాంప్ అవేర్నెస్ చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పటిష్టవంతంగా నిర్వహించి అన్నమయ్య జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీసిలో డిఎంహెచో డా. కొండయ్య, డిసిహెచ్ఎస్ డా. సుకుమార్, మెడికల్ అధికారి డా.రియాజ్, జీఎస్డబ్ల్యుఎస్ మనోహర రాజు, సర్వే ఏడి జయరాజ్, సోషియల్ వెల్ఫేర్ అధికారి జాకీర్ హుస్సేన్, ఇరిగేషన్ అధికారి కృష్ణ మూర్తి, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విషం తాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -మదనపల్లి: కుటుంబ సమస్యలతో ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది. పోలీసులు బాధితురాలు కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని ముదివేడు పంచాయితీ సాయిబులపల్లెకు చెందిన కార్పెంటర్ మహబూబ్ బాషా భార్య ఎస్ రేష్మ (22) కుటుంబ సమస్యలు కారణంగా మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి ఆమెను 108 వాహనములు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

విశాలాంధ్ర -రామసముద్రం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని కేసి పల్లి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఎంపీపీ కుసుమ కుమారి వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గురువారం మండలంలోని కెసిపల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు వైద్య సేవల ను తీసుకొచ్చేం దుకు ఈ పథకం ప్రజలకు సేవ చేసేందుకు ప్రవేశపెట్టిందని కొనియాడారు. అన్నమయ్య జిల్లాలో కేసి పల్లి లో ఆరోగ్య సురక్ష పథకాన్ని అత్యధికంగా వినియోగించుకొని మొదటి స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎంపీడీవో నారాయణ స్వామి ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి సుబ్బారెడ్డి కనగాని గెవన్న సుబోస్ పాల్గొన్నారు.

విఠలంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పీలేరు:- మండలం విఠలం గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రత్యేక అధికారి శివరామమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన ఈ కార్యక్రమం వరమని ఆయన అన్నారు.గ్రామంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.సుమారు 200 మంది పైగా పరీక్షలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు నిర్మల ,తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ ,ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ ,సర్పంచులు శ్వేత, సుధారాణి నాయకులు రవీంద్రారెడ్డి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

15 లీటర్ల సారాయి స్వాధీనం..ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: 15 లీటర్ల సారాం యి స్వాధీనంతో పాటు ఇద్దరన్నీ అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు రాబడిన సమాచారము మేరకు పీలేరు మండలము, తలపుల వడ్డే పల్లి గ్రామము ఉత్తర దిశ న గల అడవి ప్రాంతంలో దాడులు చేయగా పీలేరు మండలం తలపుల గ్రామానికి చెందిన %+%. రెడ్డెమ్మ అను ఆమె మరియు మొరవ వడ్డేపల్లి గ్రామము, పీలేరు మండలము నకు చెందిన కె . హరినాథ్ అను ఇద్దరు అడవి ప్రాంతం లో సారాయి తయారు చేసుకొని ఒక ప్లాస్టిక్ బిందెలో 15 లీటర్ల సారాయి తీసుకొని వస్తూ ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి పీలేరు కోర్టు నందు హాజరు పరచడం అయినదని తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి సీఐ వై . గురు ప్రసాద్,, ఎస్ఈబి లక్ష్మి నరసయ్య, హెడ్ కానిస్టేబుల్ సుందరం, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, గంగా, మహేశ్వరి లు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా రాఘవేంద్ర యాదవ్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: బహుజన సేన కార్యవర్గ సమావేశం లో చర్చించిన కార్యాచరణల్లో భాగంగా మదనపల్లె టౌన్ ఆటో యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది... ఉపాధ్యక్షులుగా కాలేషా ,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ,ప్రచార కార్యదర్శిగా శివ,కోశాధికారిగా సుధాకర్ నాయక్ మరియు కార్యవర్గ సభ్యులుగా చలపతి,రాజేష్ లను బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు మరియు రాష్ట్ర నాయకులు కొండుపల్లి ఆనంద్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బహుజన సేన మదనపల్లె ఆటో యూనియన్ ప్రెసిడెంట్గా నన్ను నియమించినందుకు బహుజన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. బహుజన సేన యొక్క ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడానికి అహర్నిశలు కష్టపడతానని మరియు మదనపల్లె ఆటో కార్మికుల సమస్యలపై పోరాడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

జగనన్న సురక్ష ప్రజలకు రక్ష

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మదనపల్లె మండలం చీకలబైలు పంచాయితీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర హాజరైనారు. ఈ సందర్భంగా సీనియర్ వైసిపి నాయకులు వెలుగు చంద్ర మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టమోటా మార్కెట్ డైరెక్టర్ తట్టి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మనచెరువు సర్పంచ్ డి. కరుణాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు బాబు రెడ్డి, ఎంపీడీవో భాను ప్రసాద్ అధికారులు, డాక్టర్లు సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

ఉత్తమ అవార్డు అందుకున్న షేక్ దర్బార్

విశాలాంధ్ర - రామాపురం : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడప పట్టణం జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారా లు 2023 కార్యక్రమంలో రామపురం మండలం గువ్వల చెరువు శ్రీ బాలాజీ విద్యానికేతన్య హై స్కూల్ కు చెందిన ఉపాధ్యాయుడు షేక్ దర్బార్ భాషకు గురువారం ఎమ్మెల్సీ యం.వి రామచంద్రారెడ్డి ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా దర్బార్ భాష మాట్లాడుతూ తాము విద్యార్థులకు మంచి నైపుణ్యం గల విద్యను అందించినందుకు తమను ప్రభుత్వం గుర్తించి తమకి ఈ అవార్డు అందజేశాన్నారు.

జీ రెడ్డివారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర -సుండుపల్లె: జీ రెడ్డివారిపల్లిలో గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు ఆరోగ్య సురక్షను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం. రామస్వామి రెడ్డి సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేద, ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి అన్ని ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్యం చేయడానికి ప్రవేశపెట్టారని అన్నారు. వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవారికి గుర్తించి అలాంటి వారిని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు వచ్చేలా చూడాలని అన్నారు ప్రభుత్వ డాక్టర్ల చేత వారికి చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్ నసీమాబాను, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపరెడ్డి ఆనందరెడ్డి,రహమాన్ ఖాన్, డాక్టర్ సునీల్ కుమార్ నాయక్,సమీరా బాను, హసన వలి, మరియు నాయకులు కార్యకర్తలు, మరియు మండల అధికారులు, మండల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశాన్ని బీజేపీ పాలన నుండి కాపాడుకుందాం

ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర- మదనపల్లె : బిజెపి పాలను నుండి దేశానికి విముక్తి కల్పిద్దామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పేర్కొన్నారు.మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మయప్పన్,ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏపీ కాంగ్రెస్ మీడియా ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి,ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్,ఏపీసీసీ అధికార ప్రతినిధి పార్థసారథి రెడ్డి,మదనపల్లె పట్టణ అధ్యక్షులు రెడ్డి సాహెబ్,మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ లీలా శ్రీనివాస్,తంబళ్లపల్లి నియోజకవర్గం ఇంచార్జి ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డి,ఎస్.ఎం.డి ఇస్మాయిల్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రత్యేక హోదా,విభజన హామీలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు.వెనుకబడిన ఉత్తరాంధ్ర,రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఏమైందిబీజేపి,వైసిపి,టిడిపి,జన సేన పార్టీలు దుష్టచతుష్టయమని అభివర్ణించారు. రాయలసీమ ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, శ్రీబాగ్ ఒడంబడిక మేరకు హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం ఏపీసీసీ మీడియా ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాటం చేస్తోందని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలన్నారు. స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి తాకట్టు పెట్టారని విమర్శించారు. 10 ఏళ్లు బెయిల్ పైన బయట తిరుగుతున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు బెయిలు కోసం అవస్థలు పడుతున్నారన్నారు. కక్షపూరిత రాజకీయాలకు ఏపీని అడ్డాగా మార్చేశారని విమర్శించారు. దేశానికి బీజేపీ శనిగ్రహం,రాష్ట్రానికి టీడీపీ,వైసీపీలు రాహుకేతువుల్లా దాపురించాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా,వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీని మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మయప్పన్ మాట్లాడుతూ బిజెపి విధానాలతో దేశ ప్రజలు విసిగిపోయారన్నారు. 2024లో జరగబోవు దేశ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని,తద్వారా రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేల్పుల శ్రీధర్,మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటాం నూతన సర్పంచ్ జీనత్ షఫీ

విశాలాంధ్ర-పీలేరు : పెద్దిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని నూతన సర్పంచ్ జీనత్ షఫీ తెలిపారు ఈ సందర్భంగా విశాలాంధ్రతో చరవాణి ద్వారా మాట్లాడుతూ తొలినుంచి తమకు పెద్దిరెడ్డి కుటుంబం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ వార్డు సభ్యులుగా, ఎంపీటీసీ, వైస్ సర్పంచ్,వైస్ ఎంపీపీ గా అత్యున్నత పదవులను ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట తప్పని పెద్దిరెడ్డి కుటుంబానికి తమ కుటుంబం ఎప్పుడూ రుణపడే ఉంటుందని పేర్కొన్నారు. పీలేరు నూతన సర్పంచ్ గా పెద్దిరెడ్డి ఇచ్చిన మాటకు తమ కుటుంబానికి పీలేరు సర్పంచ్ గా కేటాయించడం జరిగిందని తమ సంతోషానికి హద్దులు లేవని జీనత్ షఫీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పీలేరు పంచాయతీ అభివృద్ధిని రాష్ట్రంలోని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని జీనత్ షఫీ తెలిపారు.

నారా భువనేశ్వరిని కలిసిన సుబ్బరాజు యాదవ్

విశాలాంధ్ర-రాయచోటి: నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి కి సంఘీభావంగా రాజంపేట పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కునాసి సుబ్బరాజు యాదవ్ భాస్కర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. గురువారం రాజమండ్రిలో భువనేశ్వరి కలిసి నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాదని తెలిపారు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తే టిడిపి నాయకులు కార్యకర్తలు ఎవరు భయపడరు అన్నారు. రాష్ట్రంలో జగన్ చేసే అరాచకాలు ఎన్నో ఉన్నాయని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. తెలుగుదేశం పార్టీ మీ వెంట ఉంటుంది అని కార్యకర్తలకు ధైర్యం కల్పించారు . లోకేష్ ను నన్ను బ్రాహ్మణిని అక్రమ కేసులు పెట్టి బెదిరించాలనుకుంటే బెదిరే కుటుంబం మాది కాదన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి బెదిరించాలనుకుంటే బెదిరే కార్యకర్తలు లేరని ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

వశిష్టా పాఠశాల కరస్పాండెంట్కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర -సుండుపల్లి : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ కొండూరు పెద్ద రెడ్డయ్య రాజుకు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించింది. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లా జిల్లా పరిషత్ సభా భవనంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి విశిష్ట స్కూల్ కరస్పాండెంట్ పెద్ద రెడ్డయ్య రాజును మేమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వశిష్ట పాఠశాల ఉపాధ్యాయలు విద్యార్థుల తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

చంద్రబాబే మా నాయకులు. టీడీపీ

విశాలాంధ్ర - రాజంపేట : ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపిం చే చంద్రబాబే మా నాయకుడు అని ఆయ న స్థానం ఎప్పటికీ మా గుండెల్లోనే గూడు కట్టుకోవడం జరుగుతుందని ప్రముఖ విద్యావేత్త, టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మో హన్ రాజు అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రం లోని పులపుత్తూరు గ్రామపంచా యతీలో చెయ్యేరు ఎడారి లో చంద్రబాబు అక్రమ అరెస్టుపై టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి అర్ధనగ్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని స్కిల్ స్కాం కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేసే వైసిపి ప్రభుత్వం చంద్రబాబును ధైర్యంగా ఎదుర్కోలేక అక్రమ కేసుల్లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారన్నారు. అంతకుముందు జగన్ రాజుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్, బాలరాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

బండ్లవాడ్లపల్లి 132/33 KV సబ్స్టేషన్ యందు OC - W - PH(VH) (Electrician) Skilled Person Shift Duties చేయుటకు వ్యక్తి కావలెను. అర్హత ఉన్నవారు క్రింది నెంబరుకు సర్టిఫికేట్స్తో సంప్రదించవలెను.
Contractor:
B. SREEDEVI - A - GRADE
ఫోన్ నెంబర్. 9177738915

అంటువ్యాధులను ప్రబలకుండా ప్రజల ఆరోగ్యం కాపాడాలి: సిపిఐ

అకాల వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర - బద్వేల్ : అకాల వర్షాల కారణంగా అనేక విష జ్వరాలు వస్తున్నాయని తక్షణమే మున్సిపాలిటీ అధికారులు బద్వేల్ పట్టణంలో ప్రజల ఆరోగ్యం కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పట్టణంలో వివిధ వార్డులలో అనేక రకాల సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ప్రధానంగా వైరల్ ఫీవర్ రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి సంప్రదించినప్పటికీ ఎలాంటి మెరుగు లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులను సంప్రదిస్తున్నారని దీని కారణంగా వేలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారని ఒకవైపు జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో శిబిరాలు నడుపుతున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని ఈ పథకం కేవలం ప్రచారం ఆర్భాటం తప్ప ఏమీ లేదన్నారు ఇప్పటికైనా పాలకవర్గాలు అధికారులు ఆలోచించి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను రోడ్లు వీధిలైట్లు బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు పట్టణంలో 130 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ ఎవరికీ ఉపయోగం లేదని ఆయననిమర్శించారు పేదల కాలనీలు అయిన భగత్ సింగ్ నగర్ సుందరయ్య కాలనీ ఐలమ్మ కాలనీ , మార్తోమా నగర్, గౌరీ శంకర్ నగర్ కాలనీలో పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ఫ్యాగింగ్, బ్లీచింగ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమస్యలపై తక్షణమే స్పందించిన మున్సిపల్ పాలకవర్గ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రేపటి నుంచే పేదల కాలనీలో అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పీ వీ రమణ, జి నరసింహ, పడిగే వెంకటరమణ పట్టణ నాయకులు నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి, ఏసన్న డి హెచ్ పి ఎస్ నాయకులు రమణ మహిళా సమైక్య నాయకురాలు సలోమి రమాదేవి లక్ష్మి రమాదేవి గంగయ్య మునయ్య పాల్గొన్నారు.

60 ఏళ్ల పీలేరు చరిత్రలో తొలి మహిళా సర్పంచ్‌గా జీనోత్ షఫీ :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు చరిత్రలో గత 60 ఏళ్లలో కనీవిని ఎరుగని రీతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తొలి మహిళా సర్పంచ్‌గా జీనత్ షఫీనీ కేటా యించడం జరిగిందని ఈనేపథ్యంలో గురు వారం అట్టహాసంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగిందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పీలేరు నూతన సర్పంచ్‌గా జీనత్ షఫీ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, సం క్షేమ పథకాల సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అలాగే అన్ని వర్గాల వారికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ తరుణంలో పీలేరు సీనియర్ రాజకీయ నాయకులు షఫీ సతీమణికి జీనత్ కు సర్పంచ్ పదవిని కేటాయించడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ శాసనసభ్యులు జీవీ. శ్రీనాథ్ రెడ్డి, ఏపీ డీఎంసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, పీలేరు ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, పీలేరు జడ్పీటీసీ రత్నశేఖర్ రెడ్డి,పీలేరు మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, వైసిపి యువ నాయకులు, పట్టణ రెండవ సచివాలయ కన్వీనర్ ఎం. సునీల్ రెడ్డి, ఎంపీపిఆర్ఓ.ఉదయ్ కుమార్,షబ్బీర్, దాదావల్లి, కరీం,ఎస్ వి చలపతి,ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జానం సుజాతకు జోనల్ స్థాయి బెస్ట్ టీచర్ అవార్డు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులోని అయ్యప్ప రెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయిని గా పనిచేస్తున్న జానం సుజాతకు జోనల్ స్థాయి(అన్నమయ్య జిల్లా మరియు వైయస్సార్ కడప జిల్లా) ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. గత 33 సంవత్సరాలుగా విద్యా శాఖకు చేసిన సేవకు, స్పెషల్ టీచర్ గా, మండల గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా, మండల రిసోర్స్ పర్సన్‌గా, జీవ శాస్త్ర ఉపాధ్యాయునిగా సేవలను అందించినందుకు, విద్యార్థులకు సాంకేతికను జోడించి బోధించినందుకు, జగనన్న విద్య కానుకను 100% వినియోగించినందుకు, ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి కృషి చేసినందుకు గుర్తించి అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ విజయ రామి రెడ్డి, అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం, వైయస్సార్ కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, చేతుల మీదుగా బహూకరించడం జరిగింది. పై అవార్డుల కార్యక్రమం కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆకేపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జానం సుజాత మాట్లాడుతూ ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని తన మూడు దశాబ్దాల సర్వీసులో తన విద్యార్థులు ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారని ఇంకా పుస్తక విద్యతోపాటు విలువలతో కూడిన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తన శక్తి మేర కృషి చేస్తానని అన్నారు.

అరాచకంపై ఆగదు పోరు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అరాచకం పై పోరు ఆగదని , రాష్ట్రాన్ని రాక్షసుడు పాలిస్తున్నాడని, అధికార పార్టీ ఆగడాలకు భయపడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలు 27వ రోజు కు చేరుకున్నాయి . ఈ సందర్భంగా రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగుతుందని ప్రశ్నించే వారి పై కేసులు పెడుతున్నారని అధికార పార్టీ ఆగడాలకు భయపడే ప్రసక్తే లేదని ,వైకాపా తీరును ఎండగడతామని ,జనబలం తోనే ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజుల ఖాదర్ భాషా , పట్టణ అధ్యక్షులు ఖాదర్ వలీ నాగేశ్వర నాయుడు, రెడ్డయ్య యాదవ్, ఫారుక్, శ్రీనివాసులు, అమావాస్య రెడ్డెయ్య , మా భాష రెహమాన్, తెలుగు యువత జావీద్, సుబ్బయ్య నాయుడు, మంచూర్, శివారెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గడువు పెంచడం హర్షనీయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని డిపిఆర్ఓ ఆఫీస్‌లో శ్రీ వెంక టేశ్వర కళామండలి అధ్యక్షుడు, లక్కిరెడ్డిపల్లి రంగస్థలం కళాకారుడు, మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్ కళాకారుల ఆధ్వర్యంలో నూతన గుర్తింపు కార్డులకు అప్లికేషన్లు ఇస్తూ జిల్లా అధికారులతో మాట్లాడా రు. జిల్లా డిపిఐఆర్ఓ ప్రకటించిన కళాకారుల దరఖాస్తుల కు గడువు ఈరోజుతో ముగి సింది. గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 15 వరకు పెంచాలని కళాకారుడు తు మ్మల హరినాథ్ అధికారులని కోరారు. జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉండే కళాకారులకు అం దరికీ సమాచారం తెలియనందున గడువు తేదీ ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకర ణకు అవకాశం ఇవ్వాలని డిఐపిఆర్ ఓ.భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ ఓ పురుషోత్తం గారికి మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అందులకు డిపిఐఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి అంగీకరించి దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 15 వరకు గడువును పొడుగిస్తున్నట్టు కళా కారులకు అనుమతి ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లా లో దాదాపు 1000 మంది కళాకారులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు .అన్నమయ్య జిల్లాలోని కళాకారులు ఈ విషయం గమనించి దరఖాస్తులు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. దరఖాస్తుల గడువు పెంచినందుకు జిల్లా అధికారులకు కళాకారులు తుమ్మలహరినాథ్,రామకృష్ణ,రాజశేఖర్,రాజు,రామాంజులమ్మ,అరుణ కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ శ్రేణులు ధర్నా



విశాలాంధ్ర - ప్రొద్దుటూరు : విష జ్వరాల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా సమితి పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడులు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య లోపం మూలంగా దోమల బెడద పెరిగి ప్రజలు విష జ్వరాలతో ఆస్పత్రుల పాలవుతున్నారని వార న్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ ల వారు ప్రజల పై దోపిడీకి దిగబడ్డారని దీనికి కారణం సానిటరీ అధికారుల పర్యవేక్షణ లోపం సరిగా లేకనేనని వారు పేర్కొన్నారు. గతంలో నాణ్య మైన దోమల నివారణ మందులు వాడే మున్సిపాలిటీ వారు నేడు నాసిరకపు మందుల మూలంగానే దోమల నియంత్రణ లేకుండా పోయిందన్నారు. పిచికారి మందు సప్లై చేసే కంపెనీల పై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రైవేట్ ఆస్పత్రిలో జ్వరాల బారిన పడిన చిన్న పెద్ద ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సేవలు అందివ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలోని హోటల్లు ,రెసిడెన్సీలు, కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్లు వ్యర్థాలన్నీ డ్రైనేజీ లోనే కలిపెస్తున్నారని ఫలితంగా మురుగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడి దోమల ఉత్పత్తి, దుర్వాసనలు విపరీతంగా వాస్తున్నాయని ఈ దశలో రేపు దసరా పండుగకు రావలసిన అల్లుళ్లు ప్రొద్దుటూరుకు రావాలంటే భయపడుతున్నారన్నారు. వరద నీరు మైలవరం ద్వారా ప్రొద్దుటూరు నీటి ట్యాంకులలో నింపుతున్నారని దీనితో ప్రజలు జలుబులు, దగ్గులు వంటి సమస్యతో అల్లాడుతున్నారని కనుక ప్రస్తుతం పట్టణంలో ఉన్న నీళ్ల ట్యాంకులన్నీ ఖాళీ చేసి నీటిని ప్యూరిఫైడ్ చేసిన తర్వాతనే ట్యాంకులలో నింపి ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. పిహెచ్సీలలో మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని అందుకు అనుకూలమైన అనుగుణంగా ఎక్విప్మెంట్ ను మందులను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో కుక్కల బెడద విపరీతంగా ఉందని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని అందుగ్గాను వాటికి వ్యాక్సిన్లు ఏర్పాటు చేయాలని సిపిఐ కోరుతున్నదని తెలిపారు. ధర్నానంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య గారికి సమస్యల వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి షరీఫ్ సమితి సభ్యులు దేవరశెట్టి నరసింహ,మచ్చ శీను, వై హరి, యోసోబు, వీరయ్య శెట్టి, ప్రమీల,సుజాత,రమేష్ రెడ్డి ఏ ఐ వై ఎఫ్ పట్టణ అధ్యక్షులు సందీప్ కుమార్ సహాయ కార్యదర్శి అనిమెల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నీటి వివాదాలపై కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం

తెలంగాణలో ఎన్నికల లబ్ధి కోసమే

మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారు

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - కడప రూరల్ : కృష్ణ నీటి వివాదాలపై ఏర్పాటైన బాజావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం కేటాయింపులను యధావిధిగా అమలు చేస్తూనే మిగులు జలాలను కూడా లెక్క గట్టి నాలుగు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పర్యావసానం మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరు నగరి హంద్రీనివా వెలుగొండ తెలుగు గంగ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనున్నదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిందన్నారు. ఒకవైపు కేసు విచారణలో ఉండగానే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అడ్డగోలు నిర్ణయాలు చేసి అందలమెక్కాలని చూస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎగువ భద్ర ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి,2023-24 బడ్జెట్లో నిధులు కేటాయించి లబ్ధి పొందాలని చూసిందని, కర్ణాటక ప్రజలు బిజెపి సంకుచిత రాజకీయాలను ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కృష్ణ నేటి వివాదాలపై రెండు తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేస్తూ మళ్లీ బ్రిజేష్ కుమార్ ట్రిపునల్ కు కట్టబెడుతూ చేసిన తీర్మానం ఆంధ్రప్రదేశ్ కు అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరగనున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బచావత ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టిఎంసిలు కేటాయించగా అందులో విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయింపులను ప్రస్తుతం అమలులో ఉండగా తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేటాయించిన మొత్తం నీటిలో సగం వాటా తనకు కావాలంటూ వితండ వాదం చేస్తోంది అన్నారు. మరోవైపు కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కేటాయింపులు ప్రకారం తాము ముందుగానే వినియోగించుకునేందుకు అవసరమైన ప్రాజెక్టుల ఎత్తు, నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని వాదిస్తున్నాయి. బ్రిజేష్ కుమార్ తీర్పు అమలు అయితే రాయలసీమ శాశ్వత ఎడారిగా మారుతుందని తీర్పుపై సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిందన్నారు. నీటి వివాదాలపై ట్రిపుల్ తుది తీర్పు సుప్రీంకోర్టులో విచారణలో ఉండగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని వెల్లడించాలని కోర్టు అడుగగా బిజెపి ప్రభుత్వం బ్రిజస్ కుమార్ తీర్పు యధావిధిగా అమలు చేయాలని అఫిడవిట్ దాఖలు చేయడం విచారకరమన్నారు. నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యను రెండు రాష్ట్రాలకే పరిమితం చేసి సగం వాటా కావాలన్న తెలంగాణ ప్రభుత్వ డిమాండ్ ను కేంద్రంలో బిజెపి రెండు రాష్ట్రాలకే పరిమితం చేసి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు కేటాయించడం రాజకీయ ప్రయోజనాలు తప్ప న్యాయపరంగా చెల్లుబాటు కాదన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ, జాతీయ హోదా కలిగిన పోలవరానికి నిధుల కేటాయింపు వంటి విషయాలనే పూర్తిగా పక్కకు పెట్టి, రాష్ట్రానికి రాయలసీమకు వ్యతిరేకమైన చర్యలకు పూనుకుంటుంటే బిజెపి తీసుకునే ప్రతి చర్యలో భాగస్వామ్యం అవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళ ముందరే అన్యాయం జరుగుతుంటే కల్లప్పగించి చోద్యం చూస్తున్నారు అన్నారు. అనుమతి లేని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన పల్లెతు మాట మాట్లాడడం లేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ఎన్జీటీ కి ఫిర్యాదు చేసి పనులు ఆపించినా జగన్ లో మార్పు రాకపోవడం విచారకరమని వాపోయారు. జగన్కు రాష్ట్ర ప్రాంత ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. రాష్ట్ర రాయలసీమ నీటి హక్కులు కాపాడు లేకపోతే రాయలసీమ ద్రోహిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని వారు హెచ్చరించారు.

ప్రతి నెలా జీతాల కోసం పడిగాపులేనా?: ఎస్టీయు

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు నెలవారి జీతాల కోసం ప్రతి నెల పడిగాపులుకాసి ఎదురు చూడవలసి రావడం చాలా బాధాకరమని ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రమణారెడ్డి, వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో మొండివైఖరిని ప్రదర్శించడమే కాక ప్రతి నెలా జీతాల కోసం ఉద్యోగులు వారి కుటుంబాలు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూడటం పరిపాటయ్యిందన్నారు. వ్యక్తిగత రుణాలు, గృహరుణాలు తదితర రుణాలు తీసుకున్నవారు నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీలు కట్టడం అలవాటుగా మారిపోయిందని, ఈ పరిస్థితులు ఎప్పుడూ మారుతాయా అని అందరూ ఎదురు చూస్తున్నారని విమర్శించారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలైన పదకొండో పీఆర్సి బకాయిలు, పోయిన ఏడాది జూలై నుండి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మూడు విడుతల కరువు భత్యం, గత రెండు సంవత్సరాలుగా చెల్లింపుకు నోచుకోని సంపాదిత సెలవుల బిల్లులు,గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న జడ్పీపిఎఫ్,ఎపిజిఎల్ఐ రుణాలు మరియు ఫైనల్ పేమెంట్ల చెల్లింపులు తదితర ఆర్థిక ప్రయోజనాలు సంవత్సరాల తరబడి పెండింగ్ ఉండటం విద్యాశాఖ చరిత్రలో మొదటిసారిగా చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు మల్లు రఘునాథరెడ్డి,ఇలియాస్ భాష,సురేష్ బాబు,హైదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాలను కాపాడండి: సిపిఐ

విశాలాంధ్ర - మైదుకూరు : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర గురువారం ధర్నా నిర్వహించారు. సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి. శివరామ్‌లు మాట్లాడుతూ పేదల కాలనీల పట్ల మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని వీణ విజయరామరాజు కాలనీ, చెంచు కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ లాంటి పేదల నివసిస్తున్న కాలనీలలో మౌలిక వసతులైన సి.సి. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని వారు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు లేక లోతట్టు ప్రాంతాలు జలమయమై మురికి కూపాలుగా మారి డెంగ్యూ, మలేరియా, జలుబు, జ్వరాలు వచ్చి ప్రజా వైద్యం అందుబాటులో లేక ప్రైవేటు ఆసుపత్రులకు పోయి అప్పుల పాలవుతున్నారని వారు అన్నారు.తాగునీటిని శుభ్రపరచి (తాగునీటి పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలి) ప్రజలకు అందించాలని, జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు సేకరించి ఎక్కడికి అక్కడ రిపోర్టులు ఉచితంగా ఇవ్వాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు పి.భాస్కర్, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు బి.వి. శ్రీనివాసులు, బి. పీరయ్య, వీణ విజయరామరాజు కాలనీ నాయకులు లక్ష్మయ్య, నిజాం, దానం, శంకర్, భరత్, ఆకుల భాష, కరిముల్లా, రసూల్ బి, సుబ్బమ్మ, మరియమ్మ, ఎల్లమ్మ, వైష్ణవి, రెహానా, సుబ్బరాయుడు వీణ విజయరామరాజు కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బి. మఠం మండల సమాఖ్య వార్షిక మహాసభ సమావేశం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠం మండల సమాఖ్య వార్షిక మహాసభ సమావేశాన్ని స్థానిక మండల పరిషత్తు సభ భవనం నందు అధ్యక్షురాలు సౌజన్య అధ్యక్షతనలో మండల సమాఖ్య ఏపిఎం జి ప్రకాష్ రావు పర్యవేక్షణలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ వెలుగు ఐబి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హర ప్రసాద్ రాజు మరియు ఎస్ ఆర్ ఎల్ ఎం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిట్టి బోయిన రెడ్డయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఐబి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హరప్రసాద్ రాజు మాట్లాడుతూ ద్వాక్రా సంఘాలు అభివృద్ధి బాటలో నడవడానికి గ్రామ సంఘం అసిస్టెంట్లు కృషి చేయాలని అలాగే ద్వాక్రా సంఘం మహిళలు ప్రభుత్వం నుండి వెలుగు ప్రాజెక్ట్ నుండి తీసుకున్న రుణాలను వృధా చేయకుండా వస్తువులను కొనుగోలు చేసి జీవనోపాదులను చేపట్టి తద్వారా వచ్చే ఆదాయం వల్ల ద్వాక్రా మహిళలు వారి కుటుంబాలను అభివృద్ధి బాటలో నడిపించుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ద్వాక్రా సంఘం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అనంతరం ఎస్ ఆర్ ఎల్ ఎం డిపిఎం చిట్టి బోయిన రెడ్డయ్య మాట్లాడుతూ ప్రస్తుతము మహిళా సంఘాలకు ఎస్ ఆర్ ఎల్ ఎం ప్రాజెక్టు ద్వారా నిధులు వస్తున్నాయని ప్రతి ద్వాక్రా సంఘం మహిళలు నిధులను వృధా చేయకుండా జీవనోపాదులను పెంపొందించుకొని ఆదాయ అభివృద్ధిని సాధించాలని తెలిపారు అనంతరం బి మఠం మండల సమాఖ్య ఏపిఎం జి ప్రకాష్ రావు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండల సమాఖ్య పరిధిలో నీ స్వయం సహాయక సంఘాలు అభివృద్ధికి వెలుగు సిబ్బంది మరియు గ్రామ సంఘం అసిస్టెంట్లు కృషి చేయాలి అన్నారు. అలాగే ప్రతి సంఘంలోని మహిళలు తమ సొంతంగా జీవనోపాదులు చేపట్టి ఆదాయ అభివృద్ధి దిశగా మహిళల కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే వెలుగు ప్రాజెక్టు లక్ష్యమని ఏపిఎం జి ప్రకాష్ రావు పేర్కొన్నారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు వి శోభారాణి కార్యదర్శి టి చైతన్య కోశాధికారి బి రమాదేవి ఉపాధ్యక్షురాలు ఎస్ కుమారి ఉప కార్యదర్శి ఏ ఆదిలక్ష్మిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కే భాస్కర్ ఏ అనంతయ్య ఎస్ బాలయ్య డి నారాయణరావు ఎల్ సి జి రఘునాథ్ గ్రామ సంఘం అసిస్టెంట్లు గ్రామ సంఘం అధ్యక్షు లు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్‌ను దేశంలోనే నెం.1 గా నిలిపిన చంద్రబాబును జైలుకు పంపుతారా..!

- తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ రెడ్యం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భారత దేశంలోనే నెంబర్ 1 గా నిలిపిన పరిపాలదక్షుడు తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జైల్ కు పంపడానికి వైసీపీ ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి జగన్ కు సిగ్గుండాలని,దీనిని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తు గా ఓడిస్తారని తెదేపా మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎ.పి. యస్. ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత కే.సీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, టీ.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, తెదేపా ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బారాయుడు, తెదేపా 47వ డివిజన్ ఇంచార్జి కె.జనార్ధనరెడ్డి, తెదేపా 22వ డివిజన్ ఇంచార్జి పుట్టబోయిన శ్రీనివాసులు, టీ.యన్.యస్.ఎఫ్ పార్లమెంట్ మీడియా కోఆర్డినేట్ తిత్తల విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంను మెరుగుపరచాలి - విష జ్వరాలను నియంత్రించాలి

కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఐ నిరసన - కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : సీజనల్ వ్యాధులు,విష జ్వరాల వ్యాప్తిని అరికట్టే విధంగా నగరంలో పారిశుద్ధ్య చర్యలను మెరుగుపరచాలని, దోమలను నియంత్రించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జి చంద్ర, నగర కార్యదర్శి యస్ వెంకట శివ పేర్కొన్నారు. విష జ్వరాల భారి నుండి నగర ప్రజలను కాపాడాలంటూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఐ నగర సమితి నేతృత్వంలో నిరసన చేపట్టారు. మురికివాడల ప్రాంతాల్లో పదుల సంఖ్యలో జ్వర పీడితులై ఉన్నారని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యన్ని ముమ్మరం చేయాలన్నారు. చిన్న పాటి వర్షానికే ఆర్టీసీ బస్టాండ్ తూర్పు వైపు నుండి జిల్లా కోర్టు వరకు డ్రైనేజీ నీరు రోడ్డుపై పొంగి పారుతూ మురికికూపంగా మారుతోందన్నారు. నగరంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దోమల నియంత్రణ ద్వారా విష జ్వరాలను అంటువ్యాధులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యస్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, బషీరునిసా,వేణుగోపాల్, బాదుల్ల, మద్దిలేటి, బ్రహ్మం, మల్లికార్జున, లింగన్న, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, ఆర్.బాబు,నాగరాజు, సుబ్బరాయుడు, నాగిరెడ్డి,నరసింహులు, దస్తగిరి,నారాయణ,నాగేంద్ర,మైనుద్దిన్,లక్ష్మీనారాయణ, పకీరప్ప, రత్న, సూరి తదితరులు పాల్గొన్నారు.

నేటి ఆధునిక కాలానికి తగినట్లుగా బజాజ్ యన్ 150 పల్సర్

---- ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష మేయర్ సురేష్ బాబులు ----

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా బజాజ్ కంపెనీ యువతకు చేరువ చేసేందుకు బజాజ్ పల్సర్ యన్150 మార్కెట్లోకి తీసుకురావడం శుభ పరిణామం అని ఉప ముఖ్యమంత్రి నగర మేయర్ సురేష్ బాబులు అన్నారు ఈ మేరకు నూతన బైక్ ప్రారంభోత్సవం నగరంలోని అల్మాస్పేటలోని హారున్ బజాజ్ షో రూమ్ లో బుధవారం నూతన బైకు ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ నూతనంగా రూపొందించిన ఎన్ 150 పల్సర్ బైక్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని హరూన్ బజాజ్ సంస్థ ఎండీ అహ్మద్ బాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల తయారీలో బజాజ్ సంస్థకు ఇప్పటికే విశేష గుర్తింపు ఉందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వాహనాలు తయారు చేయడం బజాజ్ సంస్థ ప్రత్యేకత అన్నారు. అటువంటి సంస్థ నుంచి వచ్చిన ఎన్ 150 పల్సర్ బైక్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందన్నారు. ఈ నూతనంలో అనేక కొత్త ఫీచర్స్ ఉన్నాయన్నారు. 14.5 బీహెచ్ పీ హార్స్ పవర్ తోపాటు ఏబీఎస్ బ్రేకింగ్ సిస్టమ్, హారోజన్ ఎస్ఈడీ ప్రాజెక్టర్ ల్యాంప్స్, మొబైల్ ఫోన్ల ఛార్జింగ్ కు యూఎస్బీ సిస్టమ్ దీని ప్రత్యేకత అన్నారుఅలాగే దసరా పండుగను పురస్కరించుకుని ఈనెల 15 నుంచి 25 వ తేది వరకు ఎన్నో అద్భుత మైన ఆఫర్లు, ఎక్స్చేంజ్ భోనస్, క్యాష్ డిస్కౌంట్ అందుబాటులో ఉన్నాయన్నారు. . కడప నగరానికి చెందిన యువత, అన్ని వర్గాల ప్రజలు తమ షోరూంను సందర్శించి నూతన వాహనం టెస్ట్ రైడ్ చేసి వాహనాన్ని బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ ఇంచార్జ్‌బసవరాజ్ రిజ్వాన్ ఎల్లారెడ్డి నగర ప్రముఖులతోపాటు షోరూం ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ సర్కార్ హయాంలో పులపత్తురుకు అన్యాయం

టిడిపి అధికారంలోకి వస్తే బాధితులకు న్యాయం చేస్తాం : జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య ప్రాజెక్టు మట్టి కట్ట కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన రాజంపేట మండలంలోని పులపుత్తూరు గ్రామానికి వైసీపీ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని విధాల ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం గ్రామంలో జగన్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ దళితులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. రెండేళ్లు కావస్తున్న ఇంతవరకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళి తులతో జగన్ రాజు మాట్లాడుతూ ప్రాజెక్టు కొట్టుకుపోయి పాటు పరిసర గ్రామాల ప్రజలు సర్వస్వం కోల్పో యిన తర్వాత ముఖ్యమంత్రి కంటే ముందు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు పర్యటిం చారని ఆ తర్వాతనే ప్రభుత్వంలో స్పందన వచ్చిందన్నారు. అసలు కూడా వరదబాధత గ్రామాలకు చాలావ రకు ఆపన్న హస్తం అందిం చారన్నారు. దాతల సహాయం తర్వాత ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందన్నారు. సీఎం హామీ ఇచ్చిన రెండేళ్లకు కూడా ఇల్లు కట్టలేక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ పరిస్థితి వరద బాధితులకు చేయడం చాలా దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో పులపత్తూరు గ్రామం తో పాటు ఇతర వరద బాధిత గ్రామాల్లో కూడా ఆదుకొని న్యాయం చేస్తామన్నారు. నేటికీ సహాయక చర్యలు పూర్తి కాకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అన్నారు. వరద బాధితుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, సుబ్రహ్మణ్యం. ఊటుకూరు ఉప మండలాధ్యక్షుడు సతీష్ కుమార్. తులసి నాగేంద్ర. వెంకటేష్, కార్తీక్ వర్మ, నరసిం హులు, నరేష్ రాజు. విజయకుమార్. సుబ్బుడు. వెంకటరమణ. రవితేజ. బాబయ్య. తిరుపాలయ్య. చిన్న సిద్దయ్య. నరసింహులు. ప్రసాదు. జీవీ సుబ్బరాజు, సూర్యనారాయణ, మోక్షిత్ పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

బడికి బస్సు కష్టాలు

- గంటల తరబడి విద్యార్థుల ఎదురుచూపులు

- సుమారు వంద మంది తూముకుంట గ్రామ విద్యార్థులకు అగచాట్లు

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని తూముకుంట నుండి గాలివీడు ప్రభుత్వ పాటశాలలకు వెళ్ళే విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం. పాఠశాలకు విద్యార్థులు రోజూ వచ్చిపోయేందుకు కేవలం ఉదయం పూట మాత్రమే ఆర్టీసి బస్ వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై సాయంత్రం తీసుకెళ్తున్నారు. ముఖ్యంగా మదార్ సాబ్ పల్లి, మరికుంట పల్లి, తూముకుంట కస్ప నుంచి సుమారు వంద మంది విద్యార్థులకు పైగా గాలివీడు పట్టణంలోని పాఠశాలలకు వస్తున్నారు. సుమారు ఆరు నెలలుగా విద్యార్థులను తీసుకెళ్లే సాయంత్రం పూట ఆర్టీసీ బస్సును నిలుపుదల చేశారు. అప్పటి నుంచి విద్యార్థులు పాఠశాలలకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.అన్ని రంగాలు గాడిలో పడినా ఆర్టీసీ వారు మాత్రం మారలేదనీ స్థానికులు నుండి విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులు పాఠశాలకు రావటానికి పెద్ద సమస్యగా మారింది. బస్సు లేకపోవటంతో పాఠశాల విడిచి పెట్టిన సమయంలో విద్యార్థులు రోడ్లకు ఇరువైపులా గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా డిపో మేనేజర్లు స్పందించి వెంటనే తూము కుంటకు సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు. సాయంత్రము పూట మా ఊరికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవటం వల్ల విద్యార్థులందరూ ప్రైవేట్ ఆటో మాట్లాడుకుని రోజూ వస్తున్నాం. దీనివల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతోందనీ, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తే ఎలాంటి భారం ఉండదనీ, బస్సు లేకపోవటంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు వేడుకుంటున్నారు.